రాళ్ళను ఒరుసుకుంటూ, గలగలా శబ్దం చేసుకుంటూ సెలయేరు ప్రశాంతంగా పారుతూవుంది!...దాని నానుకొని వశిష్ఠ మహాముని పర్ణకుటీరం వుంది. ఆ కుటీరానికి అనతిదూరంలో...ఇంకా చాలా పర్ణకుటీరాలు, వశిష్ఠ మహాముని కుటీరానికి రక్షణగా వున్నట్టు కన్పిస్తున్నాయి!

ఆ మహారణ్యం పైనుంచివచ్చే, చల్లని మలయమారుతము, రకరకాల పక్షుల వింత సందడీ, సెలయేటి ప్రకృతిసంగీతము, బ్రహ్మచారుల వేదాధ్యాయనము...ఇవన్నీ అక్కడి ప్రకృతిశోభకు అలంకారాలుగా కన్పిస్తున్నాయి.

వశిష్ఠ మహాముని అప్పుడే భోజనానికి కూర్చున్నారు. నలుమూలలా చీకటి అలుముకుంటూ వుంది...ఇంతలో ఆయన సతీమణి, లోకైక పూజ్యురాలు అరుంధతీ దేవి మెల్లగావచ్చి, "స్వామీ!...మనింట్లో ఉప్పు నిండుకున్నది...ఏం చేయను?" అన్నది, భయపడుతూ. సరిగా భోజనపు వేళకే ఉప్పులేదన్న సంగతి గ్రహించావా..! ముందే అన్నీ చూసుకోవడం తెలీదా అని. వశిష్ఠులవారు కన్నెర్ర జేసారేమోనని అరుంధతి భయం. మహా ఋషులైనా, ఎంత ముక్కుమూసుకొని ముక్తి సంపాదించినా, పాపం వారికి...సంసార ఝంఝాటం తప్పింది కాదు మరి!

వశిష్ఠులు అరుంధతి వంక సాభిప్రాయంగా చూసి, "విశ్వామిత్రుల వారివద్ద కెళ్ళి కొంచం అడిగి తీసుకురా...తరువాత బదులు తీర్చేద్దాం!" అన్నారు నిశ్చలంగా.

విశ్వామిత్రుడి పేరు వినగానే, అరుంధతి ఒక్క క్షణం స్తంభించిపోయింది!...కోపం...క్రోధం...దుఃఖం...ఆమెను నిలువెల్లా దహించి వేశాయి....!

అరుంధతి వశిష్ఠులవారి వంక అదోలా చూసి, "ఏమిటి సెలవిచ్చారు స్వామీ! విశ్వామిత్రుడి వద్దకా...నేనా...వెళ్ళి ఉప్పు తీసుకురావాలా...! అన్నీ తెలిసిన మీరే నన్నిలా ఆజ్ఞాపిస్తున్నారా, స్వామీ?...నా కడుపులో చిచ్చు పెట్టిన ఆ నీచుడివద్దకా వెళ్ళమంటున్నారు....! ఏ పాపమూ ఎరుగని, ఏ అపరాధమూ చేయని, మహా తపశ్శక్తిసంపన్నులైన నా నూర్గురు పుత్రుల్ని....వాడు...దయాదాక్షిణ్యం లేకుండా, అర్ధరాత్రివేళ హతమార్చివేసి నందుకా వెళ్ళమంటున్నారు! ఆ పాపాత్ముడి ముఖదర్శనం చేస్తే, నా కడుపులో ఆగుతూవున్న మాతృహృదయాగ్ని మళ్ళా రాజుకుంటుంది స్వామీ...నన్ను వెళ్ళమని ఆజ్ఞాపించకండి...వెళ్ళలేను, క్షమించండి," అన్నది, పొంగివస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ. కాని, నిగ్రహించుకోలేక భోరుమని ఏడ్చేసింది.

వశిష్ఠ మహాముని మందహాసం చేశారు. వారి ముఖమండలంలో ఏవిధమైన భావమూ వెలికి కన్పించడంలేదు. నిశ్చలంగా గంభీరంగా వున్నారు.

"చూడు అరుంధతీ...విశ్వామిత్రుల వారిని ఏమీ అనకు! ఆయన నాకు ప్రీతిపాత్రుడు. యోగ్యుడు; తపస్సంపన్నుడు. నేను ఆయన్ని అధికముగా ప్రేమిస్తున్నాను. అలాంటి వారిని దూషించడం దోషమే అవుతుంది,' అన్నారు వశిష్ఠులు.

తక్షణం అరుంధతికి దుఃఖం మాయమై ఆస్థానంలోనే కోపం పెల్లుబికింది.

"మీరు ఎన్నైనా చెబుతారు మీకేం! సుఖదుఃఖాల్ని జయించినవారు. కాని నా మాతృహృదయమెంత క్షోభపడుతోందో మీకెలా తెలుస్తుంది. 'ఆణిముత్యాల్లాంటి నూరుగురు కొడుకులు' నామరూపాలు లేకుండా, నాశనమయ్యారే' అన్న చింత మీకు లేదు. పైగా పుత్రహంతకుడైన విశ్వామిత్రుణ్ణి పొగుడుతున్నారు.

"అతనిమీద అంత ప్రేమ, వాత్సల్యం వున్నవారైతే, ఆనాడే అతన్ని 'బ్రహ్మర్షి' అని ఒక్కమాటు పిలవలేకపోయారా? ఈ రక్తపాతం, విశ్వద్వేషాలు, వుండకపోను గా? 'బ్రహ్మర్షి' అని పిలవనందుకే గదా, అతడు నా కుమారుల్ని పొట్టన బెట్టుకున్నాడు! మీమీద ఆ విధంగా పగ తీర్చుకున్నవాడిమీద, ఏవిధమైన ప్రతిచర్యాకూడ తీసుకోలేకపోయారు ఇదేనా మీ ధర్మవర్తన...!" అన్నది అరుంధతి, కోపంగా.

"శాంతించు దేవీ! విశ్వామిత్రుడు స్వతహాగా గొప్పవాడు! నేను అతన్ని బ్రహ్మర్షి అన్నంత మాత్రాన, అతను బ్రహ్మర్షి కాలేదు. ఆనాడు నేను అతన్ని బ్రహ్మర్షి అనకపోవడము వల్లనే, యీనాడు అతను, బ్రహ్మర్షి అయే అవకాశం వుంది!... అతను 'బ్రహ్మర్షి' అవడమే నాకు కావల్సింది...తప్పకుండా విశ్వామిత్రుడు, 'బ్రహ్మర్షి' అవుతాడు" అన్నారు వశిష్ఠులు.

"నేను, నా కొడుకులు, నాశనమయ్యారు మొర్రో అంటూంటే, విశ్వామిత్రుడు అదవుతాడు, ఇదవుతాడు, అంటారేమిటి ఈయన!" అనుకున్నది అరుంధతి తనలో.


★

చీకటి దట్టంగా వ్యాపించింది. అక్కడ తన పర్ణశాలలో విశ్వామిత్రుడొక్కడే కూర్చొని ఆలోచిస్తున్నాడు.




తనలో ఇలా అనుకున్నాడు.

"ఈ వశిష్ఠుడి కెంతపొగరు! సకల మునిగణం, సర్వాధిదేవతలు సైతం, నన్ను బ్రహ్మర్షి అంటూండగా, ఇతను నన్ను సామాన్య మునిగా చూడ్డం ఎంత తలవంపు! ఆఖరికి సిగ్గు విడచి, "ఏమయ్యా వశిష్ఠా! నన్ను బ్రహ్మర్షీ" అనే పిలుపు అనికూడ చెప్పానే! కాని తనని కానట్టే నవ్వేసి పూరుకుంటాడా? వాడి పాముపగ అని తెలుసుకోలేకపోయాడు! చేతికందివచ్చిన నూర్గురు పుత్రుల్ని హతమార్చాను. దానితో భయపడి అయినా 'బ్రహ్మర్షీ' అంటాడేమోనని ఆశ




పడ్డాను, వివాహమాడి వశిష్ఠుడు దారికిరాలేదు. చూస్తాను...అతని పంతం ఏమిటో తేల్చుకుంటాను!

విశ్వామిత్రుడి కళ్లు చింతనిప్పలు కక్కుతూ వున్నాయి. అతనికి ఏంచేయడానికీ తోచక, పర్ణశాలఅంతా కాలుగాలిన పిల్లిలా తిరిగాడు.

ఆఖరికి ఒక దృఢనిశ్చయానికి వచ్చాడు.

“వాడి పాముపగయ్యా వశిష్ఠా! లోకాలన్నీ నన్ను బ్రహ్మర్షి అని పిలుస్తూ ఎంతో గౌరవిస్తున్నాయి. కాని నీ వొక్కడవు నాకు ప్రతివిషయంలోనూ వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నావు. ఇక నేను సహించను! నిన్ను హతమారుస్తాను. నీవు నాశనమైతే, నా మాట వేదవాక్కు అవుతుంది నిన్ను చంపి ఆ పాపాన్ని నా తపశ్శక్తిచేత పరిహారం చేసుకుంటాను. ఈనాటితో నీ ఆయువు మూడింది. అంటూ పర్ణశాల ఎగిరిపోయేలా గర్జించాడు, విశ్వామిత్రుడు.

కూర్చున్నచోటునుంచి లేచాడు! తన సహజరాజతేజం ఉట్టిపడేట్టుగా...కమండలం...యోగదండం...లాంటి యోగసాధనలు ధరించాడు...పదును ఖడ్గం పుచ్చుకొని, వశిష్ఠులవారిని చంపడానికి బయలుదేరాడు విశ్వామిత్రుడు! వచ్చి. వశిష్ఠుల పర్ణశాల చేరుకున్నాడు...ఎవరికీ తెలియకుండా పర్ణశాల సమీపంలో దాక్కున్నాడు.

వశిష్ఠుడు బైటకువస్తే, తనఖడ్గంతో అతని తల! ఒక్కటే వేటు!...ఎగిరి అవతలపడుతుంది...ఊహించుకొంటున్నాడు విశ్వామిత్రుడు.

★

విశ్వామిత్రుడు వచ్చి ఇలా దాక్కున్నప్పుడే. అఖరుసారిగా వశిష్ఠులవారు అరుంధతితో అన్నమాటలు విశ్వామిత్రుని చెవినిబడ్డాయి.

ఆ మాటలు వినగానే, విశ్వామిత్రుడు ఒక్కక్షణం ఆశ్చర్యంతో, ఆనందంతో


**END GREY HAIR**

రంగులను చూచి మోసపోవద్దు. అది తాత్కాలికము మా సువాసనగల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60 సం॥ల వయస్సువరకు వెండ్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు బలమిచ్చును. ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. జ్ఞాపకశక్తి, కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు 3-8-0. 3 సీసాలు రు. 9-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12/- పూర్తిగ నెరసింపుటే ఒక సీసా రు. 7/-లు 3 సీసాలు రు. 18/-లు

I. D. Gupta & Co. (M)
147. Jhowtala Road, Calcutta - 17.




బ్రాంచీలు: హైదరాబాదు, విజయవాడ.







# ★ 'బ్రహ్మర్షి' విశ్వామిత్రుడు ★

అయోమయంగా శిలాప్రతిమలా వుండి పోయాడు.

"ఏమిటీ! వశిష్ఠుడు నేను బ్రహ్మర్షిని అవాలనే కాంక్షిస్తున్నాడా! ఐతే, నామీద ద్వేషం లేదన్నమాట!-అయ్యో నేనెంత పాపాత్ముణ్ణి! నిష్కారణంగా ఆ మహానుభావుణ్ణి చంపడానికి వచ్చాను" అనుకొని చాలా విచారించాడు.

అక్కడనుంచి లేచి తిన్నగా వశిష్ఠుని పర్ణశాలలోనికి వెళ్ళి అమాంతం వశిష్ఠుని పాదాల మీదపడి, "వశిష్ఠా! నా అపరాధం క్షమించు. నిన్ను ఎన్నో బాధలు పెట్టిన పాపాత్ముణ్ణి! నీ మనసు తెలుసుకోలేక పోయాను. పరమాంతకుణ్ణి! నన్ను శపించు... శపించుస్వామీ..." అంటూ ఏడ్చాడు, విశ్వామిత్రుడు.

వశిష్ఠులు చిరునవ్వునవ్వుతూ, "లేవయ్యా 'బ్రహ్మర్షీ' లే...లే...!" అన్నారు, విశ్వామిత్రుణ్ణి లేవదీస్తూ.

విశ్వామిత్రుడికి ఆనందం, ఆశ్చర్యం మళ్ళా కలిగాయి. పూర్వం తనే వచ్చి నన్ను బ్రహ్మర్షీ అనవయ్యా అంటే, అననివాడు, ఈనాడు బ్రహ్మర్షీ అని సంబోధిస్తున్నాడే!" అనుకున్నాడు.

ఉండబట్టలేక, "వశిష్ఠా! నన్ను ఎగతాళి చేస్తున్నావా!" అన్నాడు విశ్వామిత్రుడు చిన్న బుచ్చుకొని.

"కాదయ్యా విశ్వామిత్రా! నీలోని అహంభావాన్ని చంపుకొని, పరిపూర్ణ మనసుతో ఎప్పుడైతే వున్నావో, ఆనాడే నీవు బ్రహ్మర్షి వౌతావు. ఇప్పుడు నీలోని అహంభావాన్ని చంపుకొని, పశ్చాత్తప్తహృదయుడవయ్యావు; కనుకనే ఈనాడు నీవు పరిపూర్ణ "బ్రహ్మర్షి" వైనావు. నిజంగా నీవు బ్రహ్మర్షివే!" అన్నారు వశిష్ఠులు.

'మీరు నన్ను 'బ్రహ్మర్షి' అని అంగీకరించారు; అంతే చాలు. ఐతే, నాకు బ్రహ్మజ్ఞానాన్ని ఉపదేశించండి! బ్రహ్మజ్ఞానం లేకుండా పరిపూర్ణ బ్రహ్మర్షి నెలా అవుతాను, అన్నాడు విశ్వామిత్రుడు సంశయంగా.

వశిష్ఠులవారు కొంతసేపు దీర్ఘంగా ఆలోచించారు. ఆతరువాత శాంతంగా, "నిజమే విశ్వామిత్రా! కాని బ్రహ్మజ్ఞానాన్ని నీకు అనంతదేవుడు ఉపదేశిస్తాడు; అతనివద్దకెళ్లు" అని సలహాయిచ్చారు.

మర్నాడు విశ్వామిత్రుడు అనంతదేవుడి వద్దకు ప్రయాణమయ్యాడు.

ప్రపంచాన్ని తలమీద పెట్టుకొని మోస్తూ, అంతరిక్షంలో అనంతదేవుడు కనిపించాడు విశ్వామిత్రుడికి.

విశ్వామిత్రుడు అనంతదేవుడి దగ్గరగా వెళ్ళి, అనంతదేవా? మీరు నాకు బ్రహ్మజ్ఞానాన్ని ఉపదేశించాలి! అన్నాడు.

"విశ్వామిత్రా! బ్రహ్మజ్ఞానాన్ని నీకు ఉపదేశించడానికి నాకేం అభ్యంతరం లేదు.. కాని నేను నీకు బ్రహ్మజ్ఞానాన్ని ఉపదేశించేవరకు నీవు ఈభూవలయాన్ని మోయాలి ...అందుకు నీవు సిద్ధమేనా?" అన్నాడు అనంతదేవుడు విశ్వామిత్రుణి చూసి.

విశ్వామిత్రుడికి అహంకారం ఎక్కువని అందరికీ తెలిసిన విషయమే కదా! ఒక్కొక్కప్పుడు విశ్వామిత్రుడి ప్రవర్తన చూస్తూ వుంటే—ముందు అహంకారం పుట్టి, తర్వాత విశ్వామిత్రుడు పుట్టాడేమో ననిపిస్తూవుంటుంది.

అలాంటి విశ్వామిత్రుడు అనంతదేవుడు అడిగినదానికి గర్వంగా ఒకసారి తనని తనే చూసుకొని, "ఓస్... ఈభూవలయాన్ని మోయడానికి స్వయంగా నేనే కావాలా...నాతపశ్శక్తిచేత భూమిని ఆపగలను" అనుకున్నాడు విశ్వామిత్రుడు.

"అనంతదేవా! అదెంతపని...! మీరలా పక్కకు తప్పుకోండి!" అన్నాడు విశ్వామిత్రుడు గర్వంగా.

అనంతదేవుడు నవ్వుకుంటూ, మోస్తున్న భుజాన్ని కిందికి వదించి, పక్కకు తప్పుకున్నాడు...అంతే! భూవలయం మెల్లగ జారుతూ క్రిందికి దిగజారడం మొదలపెట్టింది!

వెంటనే విశ్వామిత్రుడు, "నా తపశ్శక్తిలో..సగభాగం ధారపోస్తున్నాను. భూమి నిలిచిపోవుగాక!" అన్నాడు. కాని ప్రయోజనం లేకపోయింది. భూమి అలా క్రిందికి పడిపోతూనే వుంది!...విశ్వామిత్రుడు కొంత అదిరిపడ్డాడు!

వెంటనే, తమాయించుకొని "పూర్తిగా నా తపశ్శక్తిని ధారపోస్తున్నాను ....ఆగు" అని గర్జించాడు విశ్వామిత్రుడు

ఐనా సరే, భూమి ఆగకుండా, బంతిలా క్రిందికి జారుతూ పోతూనే వుంది. విశ్వామిత్రుడి అహంకారం పూర్తిగా దెబ్బతింది...దెబ్బతినక ఏంచేస్తుంది? అతనికున్న సంపద అంతా ఆ తపశ్శక్తే కదా!...పాపం అతని ముఖం అవమానంతో క్రుంగిపోయింది.

"ఏమయ్యా విశ్వామిత్రా! ఇదేమిటీ! భూమిని మోస్తానన్నావు... అంటే నే మోస్తున్న భూదేవిని వదిలేశాను నువు భుజం వొడ్డి, మోయకుండా; నా తపశ్శక్తిధార పోశావంటావేమిటి!...నీలాంటి తపశ్శక్తి సంపన్నులైన, మహామహులు, తోటాను

(56 వ పేజీ చూడండి)

# ★ 'బ్రహ్మర్షి' విశ్వామిత్రుడు ★

(38 వ పేజీ తరువాయి)

కోట్ల మందిని, ఈభూదేవిమోస్తున్న దయ్యా. అలాంటి భూవలయాన్ని మోయడానికి నీ తపశ్శక్తి చాలదయ్యా! నాయనా!" అన్నాడు అనంతదేవుడు.

పాపం విశ్వామిత్రుడిముఖం కత్తివేటు వేసినా నెత్తురు చుక్క లేనంత ఇదిగా పాలిపోయింది!

"ఐతే నాకు బ్రహ్మజ్ఞానాన్ని పొందే అవకాశంలేదా! భూవలయాన్ని ఆపగలిగే శక్తి ఇంకొకటి ఏమీ లేదా! ...చెప్పవేవా! ....తరణోపాయం చెప్పండి," అని వేడుకున్నాడు విశ్వామిత్రుడు.

అనంతదేవుడు క్షణం ఆలోచించి తరణోపాయం లేకేం!...ఐతే, నీవు ఎప్పుడైనా సత్పురుషులతో స్నేహంచేశావా?...వారి వద్ద పరిపూర్ణమైన నిష్కల్మషమైన మనసుతో ఎప్పుడైనా ప్రవర్తించావా?" అని అడిగాడు.

విశ్వామిత్రుడు దీర్ఘంగా ఆలోచించాడు.

"ఉన్నాను స్వామీ...వశిష్ఠులవారివద్ద ఒక్క క్షణం చిత్తశుద్ధితో వున్నాను" అన్నాడు విశ్వామిత్రుడు.

"ఇక నేం!...ఆ మహాత్ముని వద్ద గడిపిన క్షణకాలన్నీ ఇక్కడ ధారపోయ్! ఫలితం వుంటుందేమో చూద్దాం" అన్నాడు అనంతదేవుడు.

"వశిష్ఠుల వారివద్ద గడిపిన క్షణకాలాన్ని ధారపోస్తున్నాను," అన్నాడువిశ్వామిత్రుడు నిరాశగా! వశిష్ఠుడివద్ద క్షణకాలంవుంటే మట్టుకు..ఆక్షణకాలంభూమిని ఆపుతుందా? తనతపశ్శక్తికన్న, అతనివద్దవున్న క్షణకాలం గొప్పదా? అదీగాక, క్షణకాలానికి భూమి ఆగడ మేమిటి! అనంతదేవుడి పిచ్చిగాని!" అనుకున్నాడు విశ్వామిత్రుడు.

కాని చిత్రం! విశ్వామిత్రుడు అలా అనగానే, గుండ్రంగాదొర్లుకుంటూ,నక్షత్రాల్ని లోకాల్ని దాటుకుంటూ, అడుక్కి పోతున్న భూమి ఒక్కసారి, కళ్ళెం వేసినట్టుఆగిపోయింది. ఇదిచూడగానే, విశ్వామిత్రుడి నోటమాట రాలేదు! భలే ఆశ్చర్యపోయాడు!

"ఇక బ్రహ్మజ్ఞానాన్ని ఉపదేశించండి!" అన్నాడు విశ్వామిత్రుడు.

అనంతదేవుడు చిరుహాసం చేస్తూ, "ఏమయ్యా విశ్వామిత్రా! ఇన్ని శాస్త్రాలు చదివావు; ఎంతో గొప్ప తపశ్శక్తిసంపన్నుడవయ్యావు; కాని ఏంలాభం? నీ అహంకారం, గర్వాంధకారం నిన్ను మూఢునిగా చేస్తున్నాయి!—దానివల్ల నీకు ఇది మంచీ, ఇది చెడ్డా....అని తెలియకుండాపోతోంది. ఇంకా నేను బ్రహ్మజ్ఞానాన్ని ఉపదేశించాలా?—దానికోసం పనిగట్టుకొని ఇంత దూరం వచ్చావా పిచ్చివాడా?...ఎవరిసమక్షంలో ఒక్క క్షణకాలంవుండి, ఆ క్షణకాలం యొక్క శక్తి చేత భూవలయాన్ని ఆపగలిగావో,—అట్టి వశిష్ఠమహాముని కన్నా మిన్నగా నీకు బ్రహ్మజ్ఞానాన్ని బోధించేవారెవరయ్యా?—నీకు దగ్గరగావుండే ఆ మహామహుణ్ణి గుర్తించలేకపోయావు!—వెళ్లు...వెళు...వశిష్ఠులవారొక్కరే నీకు బ్రహ్మజ్ఞానాన్ని బోధించసమర్థులు!" అన్నాడు... అనంతదేవుడు.

★

విశ్వామిత్రుడు అనంతదేవునివద్ద శెలవు తీసుకొని, తిన్నగా వశిష్ఠులవారి ఆశ్రమానికి వచ్చి చేరుకున్నాడు!

అలావచ్చి వశిష్ఠులవారిని చూసి, "ఏమయ్యా వశిష్ఠా! బ్రహ్మజ్ఞానం నీకు తెలిసివుండికూడ, అనంతదేవునివద్దకు పంపించావు. నేర్పించడానికిఇష్టంలేకపోతే,అలాచెప్పేస్తే పోతుందిగా?...తీరా అనంతదేవుడి వద్దకు వెళ్ళితే, ముక్కూ, ముఖం వాచిపోయేట్టు చీవాట్లు పెట్టి పంపించాడు. ఇదేనా నీవు చేయాల్సిన పని? చాల్చాలే!" అన్నాడు విశ్వామిత్రుడు చిరుకోపంగా!

"కోపగించుకోకయ్యా, విశ్వామిత్రా! అసలుసంగతి ఏమిటంటే, ముందే నీకు బ్రహ్మజ్ఞానాన్ని ఉపదేశిస్తానంటే, నా మీద నీకు పూర్తిగురి ఏర్పడదు...పూజ్యభావమూ వుండదు. ఇప్పుడునీకు అనంతదేవుడు సలహా ఇచ్చాడు కాబట్టి, నామీద నీకు విశ్వాసంగురి,ఏర్పడినాయి! ఈరోజునే నీకు బ్రహ్మజ్ఞానం ఉపదేశిస్తాను. ఈనాటి నుంచి నీవు అన్నిలోకాలచేతా 'బ్రహ్మర్షి' అని పిలవబడతావు," అన్నారు వశిష్ఠులు.

విశ్వామిత్రుడు వశిష్ఠుల వారివద్ద బ్రహ్మజ్ఞానాన్ని నేర్చుకొని, 'పరిపూర్ణ బ్రహ్మర్షి' ఐనాడు!!! ★

# వ్యాపారంలో నిజాయితీ

(4-వ పేజీ తరువాయి)

లను స్థాపించడానికీ, మరొకవైపు సమాజ సంక్షేమాన్ని సాధించడానికీ ఏకకాలంలోనే పూనుకుంటున్నది; అదే విచిత్రం! ఈ శ్రేయోరాజ్య సిద్ధాంత పర్యవసానంగా ఎలాంటి ఆర్థిక దుష్పరిణామాలు ఏర్పడే ప్రమాదం వున్నదో ఎవరూ గ్రహించినట్లు తోచదు.

ఈ శ్రేయస్సాధన లక్ష్యం కేవలం పరిశ్రమలలోని శ్రామిక వర్గానికి మాత్రమే పరిమితమైవుంది. మన దేశానికివున్న కార్మిక బలగంలో అధిక సంఖ్యాకులు కర్షకులు; కర్షక లోకానికి వర్తించే శాసనం ఒక్కటి కూడా అమలులో లేదు. ఈ పరిస్థితులలో భారతదేశం జర్మనీనిగాని, స్విట్జర్లెండును గాని, లేదా మనకు సమీపంలోని ప్రాచ్య రాజ్యమైన జపానునుగాని అనుకరించాలి గాని,బ్రిటనును కాదు. జర్మన్‌పారిశ్రామికుడి ఉత్పత్తి సామర్థ్యం తమ పనివాడి శక్తి సామర్థ్యాలకంటే మిన్నగా వున్నదనే విషయాన్ని బ్రిటిష్ అధికారులే గుర్తించారు.

భారత పారిశ్రామికుడి ఉత్పత్తి సామర్థ్యాన్ని స్పష్టపరిచే వివరాలేవీ లేవు. రేవు కార్మికులు మాత్రం ఒక విషయాన్ని నిదర్శనపూర్వకంగా చూపగలిగారు. 'పనిని బట్టి వేతనం' అనే సూత్రాన్ని అమలుపరిచిన తర్వాత రేవు కార్మికుడు లోగడకంటె ఎక్కువ ఫలితాన్ని చూపగలుగుతున్నాడు.

కార్మిక బలానికి సమకూరుస్తున్న సౌకర్యాలన్నిటికీ స్వస్తి చెప్పాలన్నది కాదు నా అభిప్రాయం. కార్మిక నాయకులు కూడా దేశక్షేమానికి తమ వ్యక్తిధర్మాలను నిర్వర్తించడం అవసరమని గ్రహించాలి. తదనుగుణంగా కార్మికులచేతపనిచేయించాలి.

ఇందుకు మన రైల్వే పనివారి విషయాన్నే ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. రైళ్లు, రైలుమార్గాలు భారతజాతి సంపద. ఈ ఆస్తిని ఎవరూ తస్కరించకుండా చూడగలసిన బాధ్యత రైల్వే పనివారిదై వున్నది. ఈ బాధ్యత స్వీకరించడానికి రైల్వే సిబ్బంది నాయకులు నిరాకరిస్తున్నట్టు వింటున్నాము. ఈషరతుకు ఒప్పుకుంటేనే ప్రభుత్వమైనా పనివారి సంఘాలకు అధికార పరిగణన ఇవ్వాలి. శ్రేయోరాజ్య లక్ష్యం అంటే, కేవలం కార్మికులకు సమస్తమైన హక్కులనూ ప్రసాదించడం మాత్రమే కాదు. కార్మికులు కష్టపడి పనిచేయాలని కోరే అధికారం యజమానులకూ వున్నదనే విషయం మరచిపోకూడదు. శ్రామికులు ఈ ధర్మసూత్రాన్ని గ్రహించనంత కాలం, శ్రేయోరాజ్యమన్నది నేతిబీరకాయలో నెయ్యిలాగే అంతా హుళక్కిగా తయారవుతుంది.

'పరిశ్రమల అభివృద్ధి శ్రామికజన అశ్రుతర్పణం మీద ఆధారపడకూడదు' అనే ఒక నూతననినాదంగా ఈనాడు ప్రచారమవుతున్నది. ఈ నినాద ఆచరణకు అయ్యే వ్యయాన్ని భారతదేశం ఎంతవరకు భరించగలదు?...మన దేశానికి అంత సిరిసంపదలు వున్నవా?—సందేహం!... యాత్రా విశేషాలు చెప్పడానికి బదులు ఇదేమిటి ఏవేవో ధర్మపన్నాలు చెబుతున్నాడనుకుంటారేమో!...ఎందుకొచ్చిన గొడవ ఇదంతా; పోనివ్వండి...సెలవు! ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.